




# కరపత్రం

SINCE 2014

సోమవారం నవంబర్ 11 2024 | సంపుటి :0 | సంచిక : 33 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## కుర్లు తరలిస్తున్న కంటైనర్‌లో మంటలు.. హైవేపై ట్రాఫిక్‌జామ్



2లో..

- జహీరాబాద్: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బైపాస్ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం జరిగింది.

## కురుమూర్తి స్వామి దయతోనే సీఎం అయ్యాను: రేవంత్‌రెడ్డి



- కురుమూర్తి స్వామి దయతోనే సీఎం అయ్యాను: రేవంత్‌రెడ్డి
- సీఎం రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్‌లో పర్యటించారు.

చిన్న చింతకుంట: పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందంటే కురుమూర్తి స్వామి దయేనని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్‌లో కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల తిరుపతిగా కురుమూర్తిస్వామిని కొలుస్తారని చెప్పారు. ఇక్కడ దర్శించుకుంటే తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నట్లేనన్నారు.

పాలమూరు రుణం తీర్చుకుంటాం..

"ఇప్పటికీ కురుమూర్తి స్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవు. అందుకే రూ.110 కోట్లతో ఘాట్‌రోడ్డు కారిడార్ నిర్మిస్తున్నాం. ఆలయానికి ఏం కావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు విడుదల చేస్తాం. దేశంలో ఏ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలోనైనా పాలమూరు ప్రజల కృషి ఉంది.

## ఆందోళన చెందవద్దు..

### సర్వే చేసిన సమాచారం అంతా గోప్యంగా ఉంటుంది: మంత్రి పొన్నం

- సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణలో చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



2లో..

## ప్రేమ వివాహానికి అడ్డొస్తున్నాడని.. ప్రియురాలి తండ్రిపై కాల్పులు



2లో..

## ఇక్కడ హామీలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రేవంత్ అబద్ధాలు: హరీశ్‌రావు



2లో..

# బీసీల ఓట్ల కోసమే..

## కాంగ్రెస్ కులగణన జపం: కేటీఆర్

కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏడాదైందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.



"కొత్త పథకాల మాట దేవుడెరుగు.. ఉన్న పథకాలకే పాతరేశారు. రేవంత్ ప్రభుత్వం రాగానే.. బీసీ బంధు, రైతు బంధును బంద్ చేశారు. బీసీల ఓట్ల కోసమే కాంగ్రెస్ కులగణన జపం ఎత్తుకుంది. కులగణనలో 175 ప్రశ్నలు అడుగుతున్నారు. బ్యాంకుల్లో డబ్బెంత ఉంది? ఏసీ ఉందా? ఫ్రిజ్ ఉందా? అని అడుగుతున్నారు. కులగణన కోసం వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బీసీల ఓట్ల కోసం అధికారులను బలిపశువులను చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అవి ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలి. కేంద్రంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్నా.. కాంగ్రెస్ ఓబీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయలేదు. కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వశాఖ ఉండాలని గతంలో కేసీఆర్ కోరారు. కాంగ్రెస్ నేతల చిత్తశుద్ధిని ప్రజలు అనుమానిస్తున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి కోసమే కులగణన ప్రస్తావన తీసుకొచ్చారు" అని కేటీఆర్ విమర్శించారు.

- కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏడాది అయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.
- బీసీ డిక్లరేషన్ పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు.
- బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు? హనుమకొండలో నిర్వహించిన భారాస నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.
- చేతి గుర్తుకు ఓటేసిన పాపానికి చేతివృత్తిదారుల గొంతు కోశారని విమర్శించారు.

## పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అనుకూలం: మంత్రి శ్రీధర్‌బాబు



మలేసియాలో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు.. ఇవాళ కౌలాలంపూర్‌లో అక్కడి పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు.

ఇంటర్నెట్‌డెస్క్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సులభతర వాణిజ్య విధానాలతో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

మిగతాది 2లో

# ఉన్మాదులను వదిలేయాలా?

పాండవుల తరపున దుర్యోధనుడి వద్దకు రాయబారిగా వచ్చిన శ్రీకృష్ణుడు ధర్మరాజును దృష్టిలో పెట్టుకొని చేసిన హెచ్చరిక ఇది! సౌమ్యుడుగా కనిపించే ధర్మరాజుకు ఆగ్రహం వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో దుర్యోధనుడిని హెచ్చరించడమే దీని సారాంశం. మహాభారతం నుంచి వర్తమానంలోకి వస్తే, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆగ్రహం తెప్పించిన సోషల్ మీడియా ఉన్మాదులు ఫలితాన్ని అనుభవిస్తున్నారు. తాజా ఎన్నికల్లో అఖండ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాలుగు నెలలపాటు మెతకగానే ఉన్నారు. దీంతో కూటమి ప్రభుత్వం తమను ఏమీ చేయలేదని భావించిన వైసీపీ మద్దతుదారులైన సోషల్ మీడియా ఉన్మాదులు కలుగుల్లో నుంచి బయటకు వచ్చి రెచ్చిపోయారు. నాగరిక సమాజం ఏ మాత్రం ఆమోదించని భాషతో కూటమికి చెందిన ముఖ్యుల ఇళ్లలోని ఆడవాళ్లను దూషించడం మొదలుపెట్టారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ మొదలైన వారి ఇళ్లలోని మహిళలను దారుణంగా కించపరిచారు. అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే బరితెగింపు కొనసాగింది. దీంతో ముఖ్యమంత్రి మెతక వైఖరిపై తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు రగిలిపోయారు. ఈ నేపథ్యంలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురంలో మాట్లాడుతూ, పోలీసుల పనితీరును విమర్శించడంతోపాటు హోం శాఖను తాను చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. దీంతో సోషల్ మీడియాలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించే విశ్లేషకులు కూటమిలో కుంపట్లు అంటూ విశ్లేషణలు మొదలు పెట్టారు. ఈ విశ్లేషణలు కొనసాగుతున్న దశలోనే సరస్వతి సిమెంట్ కంపెనీలో తన పేరిట, తన భార్య పేరిట ఉన్న షేర్లను తల్లి విజయలక్ష్మి, చెల్లి షర్మిల అక్రమంగా బదలాయించుకున్నారని ఎన్సీఎల్టీలో జగన్మోహన్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీంతో రాజశేఖర రెడ్డి కుటుంబంలో విభేధాలు రచ్చకెక్కాయి. ఈ విభేధాలకు చంద్రబాబు కారకుడు అంటూ విశ్లేషకులతోపాటు సోషల్ మీడియా ఉన్మాదులు వీడియోలు, పోస్టులు పెట్టారు. ఒకవైపు పవన్ కల్యాణ్ తన ఆవేదనను వ్యక్తం చేయడం, మరోవైపు సోషల్ మీడియా ఉన్మాదుల దాడి తీవ్రమవడంతో అదను కోసం వేచివున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మేల్కొన్నారు. తానేమిటో రుజువు చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని భావించారు. పోలీసు ఉన్నతాధికారులను పిలిపించుకొని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా ఉన్మాదులపై వేట మొదలైంది. అంతే, జగన్మోహన్‌రెడ్డి కూడా తన పాలనలో ఏం చేసిందీ మరచిపోయి నీతి వ్యాఖ్యలు వల్లెవేయాల్సిన పరిస్థితి! ప్రజాస్వామ్యంలో ప్రశ్నించకూడదా? అని ఆయన వాపోయారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంపీ అని కూడా చూడకుండా రఘురామకృష్ణ రాజును చిత్రహింసలు పెట్టించడమే కాకుండా ఏబీఎన్, టీవీ5 చానళ్లకు చెందిన బాధ్యులపై ఏకంగా దేశద్రోహం కేసులు పెట్టించిన విషయం మరిచారు. ఏ విషయంలోనైనా ఆచితూచి వ్యవహరించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నైజం. 'ఇనుమును కూడా నానబెడతారు' అని ఆయనపై ఛలోక్తులు వినిపిస్తుంటాయి. అయితే చంద్రబాబు అందరూ అనుకున్నంత మెతక కాదు. అలా కనిపిస్తారంతే! సమయం కోసం వేచిచూస్తారు. ఒక వ్యూహం ప్రకారం అడుగులు వేస్తారు. దీంతో ఆయనది మెతక వైఖరి అని అందరూ భావిస్తారు. అన్ని సమయాలలో ఆయన మెతక వైఖరితో ఉండరు. ఇప్పుడు తాజా పరిణామాల విషయానికి వద్దాం. సోషల్ మీడియా ఉన్మాదులు తన ఉచ్చులో చిక్కే వరకు ఆయన ఓపిక పట్టారు. తెలుగు తమ్ముళ్లు బుసకొడుతున్నా చంద్రబాబు రెచ్చిపోలేదు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను కూటమిలో చిచ్చుగా అభివర్ణించే ప్రయత్నం చేసిన వైసీపీ అనుకూల విశ్లేషకుల దిమ్మ తిరిగేలా పావులు కదిపారు. వైసీపీ అనుకూల విశ్లేషకులు ఒక్కసారిగా రెచ్చిపోయి దాడి చేయడం, అదే సమయంలో పవన్ కల్యాణ్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకోవడాన్ని చంద్రబాబు

# ఇక్కడ హామీలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రేవంత్ అబద్ధాలు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మహారాష్ట్ర ప్రజలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఇక్కడి మోసాలు చాలవన్నట్లు అక్కడ కూడా ఇదే తరహాలో కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 రోజుల్లో చేస్తామన్న కాంగ్రెస్ హామీలు ఎక్కడ అమలవుతున్నాయని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పటికి 11 నెలలు అవుతోందని.. మహిళలకు డబ్బులు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్రకు వెళ్లి మాత్రం తెలంగాణలో హామీలు అమలు చేసినట్లు చెబుతున్నారన్నారు.

"అధికారంలోకి వచ్చిన వారంలోనే రుణమాఫీ చేస్తామన్నారు.. చేశారా? కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిగా అమలు చేయలేదు. 20 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేశారు. ఇంకా 22 లక్షల మందికి చేయాల్సి ఉంది. ఆలస్యంగా చేసిన రుణమాఫీ వల్ల రైతులు వడ్డీ కట్టాల్సి వచ్చింది. హామీలు అమలు చేయకుండా మహారాష్ట్రలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు తప్పామని అక్కడ చెప్పాలి. రైతు భరోసా లేదు.. రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వలేదు. వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తున్నామని మహారాష్ట్రలో చెప్పారు. అన్నదాతలకు ఎవరికైనా బోనస్ వచ్చిందా? 11 నెలల్లో రేవంత్ రెడ్డి ఒక్క ఇల్లూ కట్టలేదు.. కానీ కూలుస్తున్నారు. పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పారు.. ఇచ్చారా? 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మీరు ఇచ్చిన 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది ఎవరు? ఇప్పటి వరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.

# ఆందోళన చెందవద్దు..

## సర్వే చేసిన సమాచారం అంతా గోప్యంగా ఉంటుంది: మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

హుస్నాబాద్: సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణలో చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేటలోని హుస్నాబాద్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. 87 వేల మంది ఎన్యుమరేటర్లతో ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. దీని వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని, ఆందోళన చెందవద్దని చెప్పారు. సమాచారం అంతా గోప్యంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొన్నిచోట్ల సర్వేకు ఇబ్బందులు కలిగిస్తున్నారని.. ఇది సరికాదని చెప్పారు. ఇందులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

# ఇంట్లోనే 'ఎర్ర బంగారం' సాగు..

# కిలో ధర రూ.5లక్షలు



కుంకుమ పువ్వు .. ఈ పేరెత్తితే మనకు వెంటనే గుర్తుకొచ్చేది కశ్మీర్. 'ఎర్ర బంగారం'గా పేరొందిన ఈ సుగంధ ద్రవ్యాన్ని మన దేశంలో ఎక్కువగా పండించేది అక్కడే. వంటలు మొదలు ఔషధాలు, సౌందర్య ఉత్పత్తుల వరకు దీని వినియోగం అధికం. ఈ క్రమంలోనే కశ్మీర్ ప్రకృతి అందాలను వీక్షించేందుకు వెళ్లిన ఓ రైతు.. అక్కడ కుంకుమ పువ్వు సాగును చూసి ప్రేరణ పొందాడు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించి తన ఇంటివద్దే పంట సాగు మొదలుపెట్టాడు.

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన అనిల్ జైస్వాల్ కొన్నేళ్ల క్రితం కుటుంబంతో కలిసి కశ్మీర్‌కు వెళ్లాడు. అక్కడి పంపోర్‌లో కుంకుమ పువ్వు సాగును చూసి స్ఫూర్తి పొందాడు. స్వస్థలంలోనూ అదే పంటను పండించాలనుకున్నాడు. దానికోసం మట్టి అవసరం లేని అధునాతన 'ఏరోపోనిక్స్' విధానాన్ని అవలంబించాడు. కశ్మీర్ మాదిరి ఉష్ణోగ్రత, తేమ, కాంతి, కార్బన్ డయాక్సైడ్‌లతో కూడిన నియంత్రిత వాతావరణాన్ని సైతం సృష్టించాడు. ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ పంట సాగు విషయాలను పంచుకున్నాడు.

"ఇంటి రెండో అంతస్తులో 320 చదరపు అడుగుల గదిలో కుంకుమ పువ్వు సాగు చేపట్టాను. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.6.50 లక్షలు ఖర్చయ్యింది. కుంకుమ పువ్వు మొక్కల్ని పంపోర్ నుంచి తెప్పించా. ఈ సీజన్ ముగిసేలోపు 1.5 కిలోల నుంచి 2 కిలోల వరకు కుంకుమ పువ్వు చేతికొస్తుందని భావిస్తున్నా. దేశీయ మార్కెట్లో దీని ధర కిలో రూ.5 లక్షలు ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో కిలో రూ.8.50 లక్షల వరకు పలికే అవకాశం ఉంది" అని తెలిపారు. పంట సాగు చేస్తున్న గదిలో మొక్కల కోసం పాటలు పెడతానని చెప్పాడు. అసలేంటీ ఏరోపోనిక్స్.. ఎలాంటి మట్టి లేకుండా గాలి లేదా పొగమంచు వాతావరణంలో మొక్కల్ని పెంచే ప్రక్రియ.

# ముగిసిన జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం..

# 51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా



దిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నేటితో ముగిసింది. దీంతో సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన తో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రాష్ట్రపతి భవన్ ఇందుకు వేదిక కానుంది. ఎన్నికల బాండ్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చరిత్రాత్మక తీర్పులు వెలువరించిన ధర్మాసనాల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక భూమిక పోషించారు.

దిల్లీలోని ప్రముఖ కుటుంబానికి చెందిన జస్టిస్ ఖన్నా.. దిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి దేవ్‌రాజ్ ఖన్నా కుమారుడు. దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు.

1960 మే 14న జన్మించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. దిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యను అభ్యసించారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ కు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా పనిచేశారు.

దిల్లీ బార్ కౌన్సిల్‌లో 1983లో న్యాయవాదిగా నమోదు చేసుకున్న జస్టిస్ ఖన్నా.. తొలిరోజుల్లో తీస్‌హజారీ కాంప్లెక్సులోని జిల్లా కోర్టుల్లో ప్రాక్టీసు చేశారు.

ఆదాయపన్ను శాఖ సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సుదీర్ఘకాలం కొనసాగారు. 2004లో దిల్లీ నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ స్టాండింగ్ కౌన్సిల్ (సివిల్)గా నియమితులయ్యారు.

2005లో దిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు అందుకున్నారు.

2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ ఖన్నా.. 2025 మే 13 వరకు ఆ పదవిలో కొనసాగుతారు.

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పులో జస్టిస్ ఖన్నా కూడా ఒకరు.

కేంద్ర ప్రభుత్వం 370వ రాజ్యాంగ అధికరణం రద్దు చేయడాన్ని జస్టిస్ ఖన్నా సమర్థించారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు సురక్షితమైనవని, బోగస్ ఓట్ల నిర్మూలనలో కీలక పాత్ర పోషించాయని జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం గతంలో తీర్పు వెలువరించింది.

లోక్‌సభ ఎన్నికల వేళ దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తొలిసారి మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

పెండింగ్ కేసులు తగ్గించడం, సాధ్యమైనంత త్వరగా తీర్పులు ఇస్తారని పేరుంది.

# కురుమూర్తి స్వామి దయతోనే సీఎం అయ్యాను: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

మన రాష్ట్రంలో మాత్రం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేసీఆర్ హయాంలో ఇక్కడికి పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదు. ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో పచ్చని పంటలు పండాలి. మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. పాలమూరు అభివృద్ధిని కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇక్కడి బిడ్డనై ఉండి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు. 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఈ ప్రాంతం ఇచ్చింది. పాలమూరు రుణం తీర్చుకుంటాం. యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చూస్తాం. గ్రామగ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది. విద్య, వైద్యం, ఉపాధి కోసం నిరంతర కృషి చేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

అంతకు ముందు కురుమూర్తి ఆలయ సమీపంలోని ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రేవంత్‌రెడ్డికి అర్చకులు వేదాశీర్వచనాలిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు పాల్గొన్నారు.

# కార్లు తరలిస్తున్న కంటైనర్‌లో మంటలు.. హైవేపై ట్రాఫిక్‌జామ్

మొదటి పేజీ తరువాయి

కార్లు తరలిస్తున్న కంటైనర్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో 8 కార్లు దగ్ధమయ్యాయి. ముంబయి నుంచి హైదరాబాద్‌కు కార్లు రవాణా చేస్తుండగా రంజోల్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. జహీరాబాద్ అగ్నిమాపక సిబ్బంది సహా మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగార అగ్నిమాపక శకటం మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. దీంతో హైదరాబాద్-ముంబయి మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

# ప్రేమ వివాహానికి అడ్డొస్తున్నాడని.. ప్రియురాలి తండ్రిపై కాల్పులు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రేమ వివాహానికి అడ్డొస్తున్నాడని ప్రియురాలి తండ్రిపై ఓ యువకుడు కాల్పులు జరిపిన ఘటన హైదరాబాద్ సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అంబర్‌పేటకు చెదిన బల్వీందర్‌సింగ్ (25), సరూర్‌నగర్ పీఎస్ పరిధిలోని వెంకటేశ్వరకాలనీకి చెందిన ఓ యువతి (23) కొంతకాలంగా ప్రేమించుకున్నారు.

ఈ విషయం ఇంట్లో తెలియడంతో యువతిని ఆమె తండ్రి ఇటీవలే అమెరికా పంపించారు. ఈ క్రమంలో ఆదివారం యువతి ఇంటికి వచ్చిన బల్వీందర్‌సింగ్ యువతి తండ్రి రేవంత్ ఆనంద్‌తో వాగ్వాదానికి దిగాడు. ఆగ్రహంతో ఊగిపోయిన నిందితుడు తన వెంట తెచ్చుకున్న ఎయిర్ గన్‌తో రేవంత్ ఆనంద్‌పై ఒక రౌండ్ కాల్చాడు. తూటా కంట్లో నుంచి దూసుకెళ్లడంతో తీవ్ర గాయమైంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన యువతి తండ్రిని ఆసుపత్రికి తరలించారు.

# పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అనుకూలం: మంత్రి శ్రీధర్‌బాబు



మొదటి పేజీ తరువాయి

మలేసియాలో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు హాజరైన మంత్రి.. ఇవాళ కౌలాలంపూర్‌లో అక్కడి పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. స్థానిక తెలంగాణ ఎన్ఆర్ఐలు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. మలేసియా- భారత్‌ల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. పెట్టుబడులతో వచ్చే వారందరికి హైదరాబాద్ ఎంట్రీ పాయింట్‌గా ఆహ్వానం పలుకుతోందన్నారు. డిసెంబరులో తెలంగాణలో పర్యటించేందుకు తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

ప్రజా ప్రతినిధిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న తనకు అభినందనలు తెలిపిన వారందరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. రెండున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో పార్టీలో ఎంతో ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహిస్తూ వచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నలుగురు సీఎంల వద్ద మంత్రిగా పనిచేశానని, వారు తన పట్ల ఎంతో ఆదరాభిమానాలు కనబరిచారని మంత్రి తెలిపారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం నవంబర్ 11 2024

## కాంగ్రెస్ పార్టీ నాయకునికి పరామర్శ

- కార్యకర్తలకు అండగా ఉంటాం
- నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**





ఆదివారం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం సోలక్పల్లి గ్రామానికి చెందిన మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి అనారోగ్యం కారణంగా భుజం శస్త్ర చికిత్స చేసుకుని సోలక్ పల్లి లోని వారి స్వగృహానికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేశారు, శస్త్ర చికిత్స చేసుకుని వచ్చిన శ్రీకాంత్ రెడ్డి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, రాజు గౌడ్, సత్తన్న,శ్రీరామ్, జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, రాళ్లకత్వ గణేష్, శివరాజ్,మల్లేష్,శ్రీను,శ్రీనివాస్, మహేష్, సత్యా నారాయణ,వెంకటేశ్,మల్లేష్,రఘు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం, ప్రణవ్ బాబు.





**కరపత్రం హుజురాబాద్/ ప్రతినిధి: నవంబర్ 10,**
హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్స్ లో చల్పూర్ మాజీ తాజా సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్ కుమార్తె మనీషా, సాయి ధీరజ్ల, వివాహానికి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### గ్రంథాలయ చైర్మన్ అభిమానించిన సత్య ప్రసన్నా రెడ్డి

నూతనంగా ఎన్నికైన గ్రంథాలయ చైర్మన్ ను కేడం లింగమూర్తికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపిన. కరీంనగర్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్రె సత్య ప్రసన్న రెడ్డి, వెంకటరమణారెడ్డి దంపతులు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు తిప్పారపు సంపత్ దేశిని కోటి, మిడిదొడ్డి రాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణుల ముంగిట్లో అధునాతన మొబైల్ షాప్ ప్రారంభం..

- మణికంఠ మొబైల్ షాప్ ప్రో. మనోహర్..

**కరపత్రం వీణవంక, నవంబర్ 10.**




వీణవంక మండల కేంద్రంలో ఆదివారం గ్రామీణుల ముంగిట్లో మణికంఠ మొబైల్స్ వారు అధునాతన మొబైల్ షాపును ప్రారంభించారు. మణికంఠ మొబైల్స్ షాపును కుటుంబ సమేతంగా అంగరంగ వైభవంగా, మామిడి తోరణాలు, బంతిపూల దండలతో అలంకరించి, గణపతి ఆరాధనతో, టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, కుటుంబ సమేతంగా ఘనంగా ప్రారంభించారు. అనంతరం మణికంఠ మొబైల్స్ ప్రొప్రైటర్ మనోహర్ మాట్లాడుతూ.. వీణవంక మండల ప్రజలకు అధునాతన మొబైల్స్ ను అందుబాటులోనే సరసమైన ధరలకే అమ్మకాలు జరుగుతాయని, సెల్ ఫోన్ రిపేర్ కొరకు పట్టణాలకు వెళ్లాల్సి లేకుండా, తక్కువ ఖర్చుతో మా షాప్ లోనే చేసి ఇవ్వడం జరుగుతుందని, గ్రామీణుల ముంగిట్లోకే అధునాతన మొబైల్స్ అందించడమే మాలక్ష్యమని అని అన్నారు.

# సికింద్రాబాద్ కంటోన్మెంట్, భావనకాలనీలో బిజెపి సభ్యత్వ నమోదు.





**- కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.**

**కరపత్రం "కరుణాకర్ మల్లిగారి" మేడ్చల్ మల్కాజ్గిరి నవంబర్ 10**
దేశ సమగ్రత, అభివృద్ధి, ఆత్మగౌరవం ప్రపంచ చిత్రపటం మీద నిలవాలంటే మోడీకి మరింత బలం చేకూర్చాలాన్న సంకల్పం దేశవ్యాప్తంగా చూస్తున్నాం. గతంలో కంటోన్మెంట్లో ఎప్పుడూ కూడా బిజెపి పార్టీ గెలవలేదు. ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో తిలక్ కి తక్కువ ఓట్లు వచ్చిన అంతిమంగా ఎంపీ ఎన్నికల్లో మాత్రం ఇక్కడ గెలిచింది భారతీయ జనతా పార్టీ, ఎగిరింది కాషాయ జెండా కాబట్టి మీరంతట మీరే గొప్పగా పని చేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మల్కాజ్గిరి పార్లమెంట్లో మనకి పడ్డ ఓట్లలో 50% మెంబర్షిప్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. దానికోసం అందరూ కృషి చేయాలని కోరుతున్నాను. ఎంపీగా మీకు కొత్త కావచ్చు కానీ 25 ఏళ్ల రాజకీయ చరిత్ర మీ కళ్ళముందే ఉంటుంది. నా మీద నమ్మకం విశ్వాసం మీరు వ్యక్తపరిచారు దానికి తగ్గట్టుగా పని విధానం ఉంటుందని హామీ ఇస్తున్నాను.హైడ్రా పేరిట పేదల ఇల్లు కూలగొట్టిన నాడు ఇది క్షేమం కాదు.. ముఖ్యమంత్రి అని చెప్పినం. మూసి ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు కానీ మూసిలో పారాల్సింది మురికి నీరు కాదు తాగే నీరు పారాలని మేము కోరుకుంటున్నాము. మూసి ప్రక్షాళనకు ఎప్పుడూ మేము వ్యతిరేకించలేదు కానీ ఇల్లు కూలగొట్టి పెద్దలకు, కార్పొరేట్ కంపెనీలకు ఆ భూములు కట్టబెట్టే ఆలోచనను మేము వ్యతిరేకిస్తున్నాం.ముఖ్యమంత్రి హోదాని మరిచిపోయి ప్రజల మీద దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు అలాంటి విషయాల్లో మాలాంటివారు మీకు అండగా ఉంటామని తెలియజేస్తున్నాను. అధికారం అమ్మ ఇచ్చింది కాదు, కొనుక్కుంటే దొరికేది కాదు ప్రజల ఆశీర్వాదంతో వాళ్ల ఓట్లకు పుట్టిన పదవి, వాళ్ళు ఇచ్చిన అధికారాన్ని పట్టుకొని వాళ్ల మీద దౌర్జన్యం చేస్తానంటే.. చూసి చూసి బండకేసి కొడతారు. కెసిఆర్ ను కొడితే ఏమైపోయారో మీరు చూశారు. వీళ్ళని కొట్టే రోజులు ఎక్కువ దూరం లేదు.నాలుగు సంవత్సరాలు ఉంది ప్రజల కోసం మంచి చేసే ప్రయత్నం చేయి. ఏ కష్టం వచ్చినా మీ వెంట మేముంటాం. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. తెలిపారు

# దళిత బంధు బాధితులకు అండగా పోరాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్

### -దళిత బంధు సాధన కమిటీ అధ్యక్షుడు కోలుగురి సురేష్..





**కరపత్రం ప్రతినిధి, వీణవంక, నవంబర్ 10.**
దళిత బంధు బాధితులకు అండగా నిరసన తెలుపుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్టు చేసే క్రమంలో, కొంత తోపులాట జరగగా, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేయికి ప్యాక్చర్ కాగా, కరీంనగర్ అపోలో రీచ్ లో చికిత్స పొంది, వీణవంకలోని స్వగృహానికి రాగా, దళిత బంధు లబ్ధిదారులు ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించి, అనంతరం దళిత బంధు పై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో దళిత బంధు సాధన కమిటీ అధ్యక్షుడు కొలుగూరి సురేష్ మాట్లాడుతూ..గత ప్రభుత్వం 2021 లో పైలట్ ప్రాజెక్ట్ గా హుజురాబాద్ లో దళిత బందు అమలు చేశారని,ఇట్టి పథకంలో భాగంగా 5000 మంది పై చిలుకు లబ్ధిదారులకు రెండో విడత రావాల్సి ఉందని,సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని కొనసాగించకుండా విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని,గత 11 నెలలు గ మేము ఎంతో మంది అధికారులకు నాయకులకు వినతి పత్రం ఇచ్చినం, ఎన్నో కార్యక్రమాలు శాంతియుతంగా చేసినాము కాని మమల్ని పట్టించుకోలేదని,ఈ ప్రభుత్వం మా మీద కేసులు పెట్టినారు ఎన్నోసార్లు అక్రమ అరెస్టు చేసినారని,మా తరుపున బాధ్యత తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే మీద అమానుషంగా దాడి చెయ్యడం దారుణం, కుట్రపూరితంగా అరెస్టు చేసినారని,ఎమ్మెల్యే మీద దాడి చెయ్యడం అంటే దళితుల మీద దాడి చెయ్యడమే,ఈ ప్రభుత్వం దళితుల పక్షపాత దళిత వ్యతిరేక అనేది చెప్పాలని,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ప్రెస్ మీట్లు పెట్టడం కాదని మంత్రి తో దళిత బందు మీద ప్రకటన చేపించాలి.ఆలా చేపించకుంటే స్థానిక సంస్థ ఎన్నికలల్లో మేము ఏంటో చూపిస్తాం,మరి కొంతమంది దళితులు ఎమ్మెల్యేని రాజీనామా చెయ్యమనడం విడ్డురంగా ఉందని,మా మీద చాలా కేసులు అయినాయి, మమ్మల్ని చాలా రకాలుగా బెదిరింపులు చేసినారని,పార్లమెంట్ ఎన్నికలలో సపోర్ట్ చెయ్యాలి అని చెప్పినారని,దళితులకు ఎవరైతే సపోర్ట్ గా ఉంటారో వారికే మా మన్ననలు ఉంటాయని,ఈ ప్రభుత్వం ఎమ్మెల్యే కి క్షమాపణ చెప్పాలని,ప్రాణాలకు తెగించి మన కోసం కొట్లాడిన ఎమ్మెల్యే కి మద్దతు తెలుపుతామని,భవిష్యత్తులో మేము చాలా కార్యక్రమాలు చేపట్టబోతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బోనస్ తప్పించుకోవడానికే కొనుగోళ్లలో జాప్యం..

- మీ కమీషన్ల కోసం రైతులను బలి పెడతారా...
- వడ్ల కొనడానికి మీకున్న నొప్పేంది..
- ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు..
- కాంగ్రెస్ వచ్చాక ఆలయాలను కూల్చడానికి ప్రత్యేక దళాలను దింపారా..
- గుడులపై వరుస దాడులు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు...
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం పై ఆగ్రహం...









**కరపత్రం శంకరపట్నం నవంబర్ 10**
రైతులకు ఇచ్చిన హామీ బోనస్ తప్పించుకోవడానికి కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వము జాప్యం చేస్తుందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బండి సంజయ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వము అట్టహాసంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 50 రోజులు కావస్తున్న నామమాత్రంగా రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి, ప్రకటనలకే పరిమితమైందని, ఎక్కడ చూసినా రాష్ట్రవ్యాప్తంగా ధాన్యము రాశులే తన కళ్ళకు కనిపిస్తున్నాయని, 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీల నెరవేర్చుటలో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి విఫలమయ్యారని, ప్రకటనలకే తప్ప రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను సంవత్సర కాలం పూర్తి కావస్తున్న ఏ ఒక్కటి నెరవేర్చలేదని, రైతులకు పూర్తిగా రుణమాఫీ లేదు, రైతులకు మద్దతు ధర లేదు, మహిళలకు 2500 రూపాయల నగదు ప్రోత్సాహకం లేదు, మహిళలకు స్కూటీలు లేవు, పేదింటి ఆడబిడ్డకు తులం బంగారం లేదు, రాష్ట్రంలోని రైతులకు ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను తప్పించడానికి కొనుగోలు కేంద్రాల్లో జాప్యం చేస్తుందని ప్రభుత్వం. ఉత్వ జాప్యంతో రాష్ట్రవ్యాప్తంగా కుప్పలు తిప్పలుగా ధాన్యం రాశులు జాతీయ రహదారిపై, కల్లాల వద్ద కనిపిస్తున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో ధ్వంసం జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని, ఆలయాల ధ్వంసాలకు ప్రత్యేక దళాలు రాష్ట్రంలోకి వచ్చాయా అని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము స్పందించి ఆలయాల ధ్వంసం చేస్తున్న వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని, రైతులకు మద్దతు ధర తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విజయోత్సవ ర్యాలీల పేరుతో రాష్ట్రంలో ర్యాలీలు నిర్వహించడం కాదు. రాష్ట్రంలోని ప్రజలకు ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అందజేసి, 100 రోజుల్లో అందిస్తామన్న సంక్షేమ పథకాలను 11 నెలలు పూర్తి కావస్తున్న, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, విజయోత్సవ ర్యాలీలు కాదు ప్రజా వంచన ర్యాలీలు ర్యాలీలుగా కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే ర్యాలీలను అభివర్ణించారు. ప్రజా సంక్షేమంపై, ప్రజలకు, ఉద్యోగులకు, ఇచ్చిన హామీల నెరవేర్చుటలో దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చురకలాంటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, రాష్ట్ర జిల్లా మండల నాయకులు దాసారపు నరేందర్, పల్లె శివారెడ్డి, దొంగల రాములు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అనుబంధ సంఘాల నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సలార్ 2 పోస్టర్ షేర్ చేసిన హాలీవుడ్ హీరో..

కన్నడ ప్రముఖ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కాంబినేషన్ లో వచ్చిన సలార్ బ్లాక్ బాస్టర్ హిట్ అయ్యింది. ప్యాన్ ఇండియా భాషలలో రిలీజ్ అయిన ఈ సినిమా దాదాపుగా రూ.700 కోట్లు (గ్రాస్) కలెక్ట్ చేసింది. దీంతో సలార్ 2: శౌర్యంగ పర్వం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉండటంతో వచ్చే ఏడాది సలార్ 2 షూటింగ్ ప్రారంభం కానుంది.అయితే కొరియన్ - అమెరికన్ నటుడు సూపర్ స్టార్ లీ డాంగ్-సియోక్ సోషల్ మీడియాలో షేర్ చేసిన స్టోరీ ప్రస్తుతం టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. డాన్ లీ సలార్ 2 పోస్టర్ ని తన అధికారిక ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేశాడు. ఈ స్టోరీలో థంబ్స్ సింబల్ కూడా జోడించాడు. దీంతో సలార్ 2 లో డాన్ లీ కూడా నటిస్తున్నాడా అనే చర్చలు మొదలయ్యాయి.అయితే గతంలో ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో వస్తున్న స్పిరిట్ సినిమాలో డాన్ లీ కీలకపాత్రలో నటిస్తున్నట్లు పలు వర్తకు బలంగా వినిపించాయి. కానీ స్పిరిట్ సినిమా యూనిట్ మాత్రం ఈ విషయంపై స్పందించలేదు.ఈ విషయం ఇలా ఉండగా హాలీవుడ్ లో డాన్ లీ నటించిన సినిమాలకి మంచి క్రేజ్ ఉంది. అలాగే యాక్షన్ సినిమాలతో డాన్ లీ మంచి క్రేజ్ ని కలిగి ఉన్నాడు. దీంతో డాన్ లీ క్రేజ్ ని క్యాష్ చేసుకుని హాలీవుడ్ లోకి ఎంటర్ అయ్యేందుకు టాలీవుడ్ డైరెక్టర్లు ప్లాన్ చేస్తున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.





# అల్లు అర్జున్‌కు రష్మిక సిల్వర్ కానుక

'పుష్ప ది రూల్' తో అలరించేందుకు సిద్ధమయ్యారు నటుడు అల్లు అర్జున్ నటి రష్మిక . ఈ నేపథ్యంలో దీపావళి కానుకగా రష్మిక తనకు ప్రత్యేక కానుక పంపించినట్లు అల్లు అర్జున్ తెలిపారు."వెండి కానుకగా అందుకుంటే ఆ వ్యక్తికి అదృష్టం వరిస్తుందని మా అమ్మ చెప్పారు. ఈ వెండి వస్తువు, స్వీట్స్ తప్పకుండా మీకు మరెంతో లక్, పాజిటివిటీ, ప్రేమ అందిస్తాయని నమ్ముతున్నా" అనే సందేశాన్ని ఆమె పంపించారు. ఈ నోట్‌ను షేర్ చేస్తూ.. "థాంక్యూ మై డియర్.. ఇప్పుడు మరెంతో అదృష్టం కావాలి" అని అల్లు అర్జున్ రాసుకొచ్చారు. దీనిపై రష్మిక స్పందిస్తూ.. "బాక్సాఫీస్ వద్ద 'పుష్ప' తప్పకుండా రూల్ చేస్తుంది. మన కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది. ప్రేక్షకులు మన శ్రమను గుర్తిస్తారు. ఆ విషయంలో నేను ఎంతో నమ్మకంతో ఉన్నా" అని పేర్కొన్నారు.ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప ది రైజ్' పేరుతో తొలి భాగం 2021లో విడుదలైంది. పుష్ప రాజ్‌గా అల్లు అర్జున్ ఊరమాస్ యాక్షన్, శ్రీవల్లిగా రష్మిక నటన సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కూలీ స్థాయి నుంచి ఎర్రచందనం సిండికేట్‌ను శాసించే స్థాయికి పుష్ప ఏవిధంగా ఎదిగాడనే విషయాలను పార్ట్ 1లో చూపించారు. దీనికి కొనసాగింపుగా 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి. డిసెంబర్ 5న ఇది రిలీజ్ కానుంది. ఈసినిమాలో స్పెషల్ సాంగ్ కోసం శ్రీలీలను ఎంపిక చేసినట్లు వార్తలు వస్తున్నాయి.



# జైలర్ దర్శకుడితో ఎన్టీఆర్?



తెలుగు కథానాయకులు...తమిళ దర్శకుల కలయికలో పలు సినిమాలు రూపొందే అవకాశాలున్నాయి. రానున్న రెండు మూడేళ్లలో ఆ కలయికల జోరు స్పష్టంగా కనిపించనుంది. ఇప్పటికే పలు చిత్రాలు చర్చల దశలో ఉండగా కొత్తగా ఎన్టీఆర్ - నెల్సన్ దిలీప్‌కుమార్ కలయిక వెలుగులోకి వచ్చింది. 'జైలర్'తో ఘన విజయాన్ని సొంతం చేసుకుని, ప్రస్తుతం 'జైలర్2'ని పట్టాలెక్కించే పనిలో ఉన్న దర్శకుడు నెల్సన్ ఇటీవలే ఎన్టీఆర్‌ని కలిశారు. ఇద్దరి మధ్య కథా చర్చలు ఫలప్రదంగా జరిగినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈ కలయికలో సినిమా ఖరారయ్యే అవకాశాలున్నాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2'తోపాటు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్నారు. 'దేవర 2' కూడా చేయాల్సి ఉంది. వీటి తర్వాత ఎన్టీఆర్ - నెల్సన్ కలయికలో సినిమా ఉంటుందా? అంతకంటే ముందే ఉంటుందా? అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఎదురు చూడాల్సిందే. రెండు ప్రముఖ నిర్మాణ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు సమాచారం.



# ఇలాంటి విజయం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా: విద్యాబాలన్

బాలీవుడ్ నటి విద్యాబాలన్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'భూల్ భూలయ్యా 3' . హారర్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమాలో మంజులిక పాత్రలో నటించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో విద్యాబాలన్ సినిమా విశేషాలను పంచుకున్నారు."ప్రేక్షకులు మా చిత్రాన్ని విశేషంగా ఆదరిస్తున్నందుకు సంతోషంగా ఉంది. నా కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ సక్సెస్. ఇలాంటి విజయం కోసం ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్నా. 'భూల్ భూలయ్యా' ఫ్రాంఛైజీలో భాగం అవుతానని.. మరోసారి మంజులిక పాత్ర పోషిస్తానని అస్సలు ఊహించలేదు. ఎన్నో ఏళ్లు అయినప్పటికీ ప్రేక్షకులు ఆ పాత్రను ఇంకా ఆదరిస్తున్నారు. నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను" అని విద్యాబాలన్ తెలిపారు.మాధురీ దీక్షిత్‌తో కలిసి ఓ పాటకు డ్యాన్స్ చేయడంపై స్పందించారు. "నేనేమీ గొప్ప డ్యాన్సర్‌ని కాదు. మాధురీ దీక్షిత్ లాంటి డ్యాన్స్ ఐకాన్‌తో కలిసి సాంగ్ చేయాల్సి వచ్చినప్పుడు ఎంతో కష్టపడాలి. సెట్‌లోకి అడుగుపెట్టాక ఎప్పుడూ ఒత్తిడికి లోను కాలేదు. ఆమెతో సరితూగేలా డ్యాన్స్ చేయలేనని నాకు తెలుసు. కాకపోతే నా రోల్‌కు న్యాయం చేశా. జీవితంలో ఒక్కసారే ఇలాంటి అవకాశం దక్కుతుంది" అని చెప్పారు.2007లో అక్షయ్‌కుమార్ హీరోగా 'భూల్ భూలయ్యా' రూపుదిద్దుకుంది. ఇందులో మంజులిక పాత్ర పోషించారు నటి విద్యాబాలన్. ఈ కాన్సెప్ట్‌ను ఆధారంగా చేసుకుని కార్తిక్ ఆర్యన్ హీరోగా 2022లో 'భూల్ భూలయ్యా 2' విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడు 'భూల్ భూలయ్యా 3' విడుదలైంది. అనీస్ బజ్మీ దర్శకత్వం వహించారు. త్రిప్తి డిమ్రి కథానాయికగా నటించారు. విద్యాబాలన్, మాధురీ దీక్షిత్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో కనిపించారు. ఇప్పటివరకూ ఈ చిత్రం దాదాపు రూ.150 కోట్లకు పైగా వసూలు చేసినట్లు అంచనా

# లేడీ సూపర్‌స్టార్ వెనకున్న నిజాలు



పాత్ర ఏదైనా అలవోకగా నటించి ప్రేక్షకులను మెప్పిస్తుంటుంది అగ్రతార నయనతార. ఇప్పటికే దక్షిణాదిలో తానెంటో నిరూపించుకున్న ఈ భామ.. గతేడాది 'జవాన్'తో హిట్ కొట్టి బాలీవుడ్‌లోనూ మెరిసింది. నటన పరంగా ఎంతో మందికి సుపరిచితమైన నయన్ వ్యక్తిగత జీవితం గురించి చాలా తక్కువ మందికి తెలుసు. ఇప్పుడా విశేషాలను ప్రపంచానికి తెలియజేయడానికి 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ ఫిల్మ్‌ను మన ముందుకు తీసుకురాబోతుంది ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్. తాజాగా దీనికి సంబంధించిన ట్రైలర్‌ను ఇన్‌స్టా వేదికగా విడుదల చేసింది. "లేడీ సూపర్‌స్టార్ వెనకున్న నిజాలు. కుటుంబం, స్టార్‌డమ్‌కి మించిన ఆమె వ్యక్తిగత జీవిత కథ..'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్" అని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో నయన్ జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొందంటూ నాగార్జున, ఆమె లేడీ సూపర్‌స్టార్ అని రానా.. ఇలా చిత్రపరిశ్రమలోని పలువురు నటులు నయనతార గురించి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. నయన్ చిన్నతనం నుంచి పెళ్లి వరకూ జరిగిన ప్రయాణాన్ని చూపించనున్న ఈ డాక్యుమెంటరీ ఫిల్మ్ ఈ నెల 18న విడుదల కానున్నట్లు తెలిపింది నెట్‌ఫ్లిక్స్.